GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 287 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 07-06-2024 | పేజీలు : 3




## అద్దెకు వైసిపి కార్యాలయం

**టి మీడియా, జూన్ 6, శింగరాయకొండ :** ప్రకాశం జిల్లా శింగరాయకొండలో వైసీపీ కార్యాలయానికి టూలెట్ బోర్డు పెట్టారు. ఇక్కడ పోటీ చేసిన ఆదిమూలపు సురేష్ ఓటమి పాలైయ్యారు. వైసీపీ కార్యాలయం కొరకు ఉచితంగా ఇచ్చిన షేక్ ఇస్మాయిల్ ఈరోజు కార్యాలయానికి టూలెట్ బోర్డు ఏర్పాటు చేశారు.

# వైసిపి ఓట్లకు కాంగ్రెస్ గండి

- ఓటమికి చీలక కూడా కారణమైంది
- వైసిపిలో ఇమడలేని నాయకులు కాంగ్రెస్‌లోకి

**టి మీడియా, జూన్ 6, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో వైసిపి దారుణ ఓటమికి కాంగ్రెస్ తెచ్చిన ఓట్ల చీలక కూడా కారణమైందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2014కు ముందు రాష్ట్రంలో బలంగా వున్న కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర విభజన తరువాత నామమాత్రంగా మారిన విషయం తెలిసందే. ఆ పార్టీ నాయకులతో పాటు ఓటింగ్ కూడా వైసిపికి బదిలీ అయింది. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో ఈ ప్రభావం కనిపించింది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ తరువున పోటీచేసిన వారికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. 2024 నాటికి పరిస్థితులు కొంత మారాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో విభేదించి కాంగ్రెస్‌లో చేరి ఏకంగా పిసిసి పగ్గాలు చేపట్టడంతో ఒక్కసారిగా కాంగ్రెస్‌పార్టీకి కలిసి వచ్చినట్లు అయ్యింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆమె పర్యటనలకు ప్రజలు భారీ ఎత్తున రావడంతో ఏదోఒక రోజు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు భవిష్యత్ వుంటుందని వైసిపిలో ఇమడలేని నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వైసిపి టికెట్ ఇవ్వకపోవడంతో నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. చాలా నియోజకవర్గాల్లో మైనార్టీలు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపడంతో రాష్ట్రంలో దాదాపు 10 నియోజకవర్గాల్లో తెలుగుదేశానికి వచ్చిన మెజారిటీల ఓట్లకంటే కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. చీరాల నియోజవర్గంలో టిడిపి అభ్యర్థి కొండయ్య 72,700 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్‌కు 51,716 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ నుండి బరిలో నిలిచిన ఆమంచి కృష్ణమోహన్ 41,859 ఓట్లు తెచ్చుకోవడంతో టిడిపి అభ్యర్థి 20,984 ఓట్లతో గెలుపొందారు. ఇక్కడ కృష్ణమోహన్ ఓట్లను చీల్చకపోతే వైసిపిదే విజయమయ్యేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సొంతజిల్లా కడపలోనూ ఈ ఓట్ల చీలిక వైసిపికి గండికొట్టింది. కడపలో డిప్యూటి సిఎం అమ్జాద్‌భాషపై తెలుగుదేశం అభ్యర్థి రెడ్డిగారి మాదవి 18,860 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అఫ్జల్ ఖాన్‌కు 24,500 ఓట్లు వచ్చాయి. రాయచోటి నియోజవర్గం నుండి వైసిపి తరుపున పోటీ చేసిన గడికోట శ్రీకాంత్‌రెడ్డి 2,495 ఓట్లతో టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి చేతిలో ఓటమి కారణం అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అల్లాబక్ష్ 5,571 ఓట్లను చీల్చడమే. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అలాగే గెలిచింది. గిద్దలూరు అసెంబ్లీకి పోటీచేసిన ఎం అశోక్‌రెడ్డి కేవలం 973 ఓట్లతో ఓటమి పాలయ్యారు. అశోక్‌రెడ్డికి 98,463 ఓట్లు పోలవగా వైసిపి అభ్యర్థి కె నాగార్జునరెడ్డికి 97,490 ఓట్లు వచ్చాయి. ఇక్కడ పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పి పెద్దరంగస్వామికి 2,879 ఓట్లు వచ్చాయి. ధర్మవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అశ్వర్థనారాయణ 3,758 ఓట్లు తెచ్చుకోవడంతో వైసిపి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బిజెపి అభ్యర్థి కెసత్యకుమార్ చేతిలో 3,734 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. అలాగే రాష్ట్రంలోని సత్యవేడు నియోజకవర్గం, గుంతకల్లు, మడకశిర, నందికొట్కూర్, మదనపల్లె తదితర నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ సాధించిన ఓట్లు వైసిపి ఓటమికి దారితీసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## లోక్ సభ విపక్ష నేతగా రాహుల్ గాంధీ

**-డీకే శివకుమార్**



**టీ మీడియా, జూన్ 6, ఢిల్లీ :** కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లోక్సభలో విపక్ష నేతగా రాహుల్ వ్యవహరించబోతున్నారని అన్నారు. మోడీ సర్కార్ను రాహుల్ గాంధీ కంటే బలంగా ఎవరు ప్రశ్నించలేరు అని అభిప్రాయపడ్డారు. మోడీ సర్కార్ను దేశ వ్యాప్తంగా ప్రజలు తిరస్కరించారని విమర్శలు చేశారు. 400 సీట్లు అని గొప్పలకు పోయి కూటమికి కూడా 293 సీట్లే వచ్చాయని ఎద్దేవా చేశారు. మరోవైపు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్కు ఆదరణ పెరిగిందని వెల్లడించారు. బీజేపీ రాజకీయ ఎత్తుగడలను ప్రజలు కూడా పసిగట్టారని అన్నారు. మతం, కులం పేరుతో ఓట్లు రాబట్టుకోవడం అన్నిసార్లు సాధ్యం కాదని తెలిపారు. కాగా, ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్నీ సీట్లు సాధించినా.. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజారిటీ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు ఎన్డీఏ సిద్ధమవుతోంది.




## నేటి నుంచి ప్రజావాణి ప్రారంభం..

**టీ మీడియా, జూన్ 6,హైదరాబాద్:** లోక్ సభ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం నుంచి తిరిగి ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని గురువారం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి వెల్లడించారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

## చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్



**టీ మీడియా, జూన్ 6, హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తిరుగులేని విజయం సాధించిన విషయం తెలిసిందే.. ఎన్డీఏ కూటమి -164 (టీడీపీ-135, జనసేన 21, బీజేపీ 8) స్థానాల్లో విజయం సాధించగా.. వైసీపీ 11 స్థానాలకే పరిమితమైంది. కాగా.. చంద్రబాబు నాయుడు సారథ్యంలో టీడీపీ తిరుగులేని విజయం సాధించడం, మరోసారి అధికారం చేపడుతుండటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏపీకి కాబోయే సీఎం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి విషెస్ చెప్పారు. 4వ సారి బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ .. పలు విషయాలను కూడా చర్చించారు.



## తనయుడు ను మోదీకి పరిచయం చేసిన పవన్ కళ్యాణ్

**టీ మీడియా, జూన్ 6, ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే పిఠాపురం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలుపొందారు జనసేన అధినేత..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. తాజాగా ఎన్టీఏ సమావేశంలో పాల్గొనేందుకు తన భార్య అన్నా లెజినోవా, కురుమారు అకిరా నందన్?తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నివాసంలో నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే పిఠాపురం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలుపొందారు జనసేన అధినేత..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. తాజాగా ఎన్టీఏ సమావేశంలో పాల్గొనేందుకు తన భార్య అన్నా లెజినోవా, కురుమారు అకిరా నందన్?తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే పిఠాపురం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలుపొందారు జనసేన అధినేత..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. తాజాగా ఎన్టీఏ సమావేశంలో పాల్గొనేందుకు తన భార్య అన్నా లెజినోవా, కురుమారు అకిరా నందన్?తో

## జాక్‌పాట్ కొట్టిన కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు

**-చిన్ని కొడుకు ఎమ్మెల్యే.. పెద్ద కొడుకు ఎంపీ**



**టీ మీడియా, జూన్ 6, హైదరాబాద్:** దీపం ఉండగానే ఇంటిని చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. ముఖ్యంగా రాజకీయాల్లో మాత్రం ఈ సూత్రం తప్పదంటారు. తల పండిన ఆ నేత.. ఇప్పుడు అదే పని చేశారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజకీయ దిగ్గజం, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ఘనాపాటి కుందూరు జానారెడ్డి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పన్నిన రాజకీయ వ్యూహం ఫలించింది.రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన రాజకీయ దిగ్గజం జానారెడ్డి. ఆయన తనయులు ఇద్దరినీ ఏకకాలంలో కేంద్రంలో రాష్ట్రంలోని చట్టసభలకు పంపించడంలో విజయం సాధించారు. జానారెడ్డి చిన్న కొడుకు జైవీర్ రెడ్డిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలిపించు కోవడంలో, పెద్ద కొడుకు రఘువీర్ రెడ్డిని పార్లమెంట్‌కు పంపడంలో జానారెడ్డి సక్సెస్ అయ్యారు. క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించిన జానారెడ్డి, తన ఛరిష్మాతో ఇద్దరు కొడులను రాజకీయ అరంగ్రేటం చేయించడమేగాక, వారి వెనకాలే ఉండి గెలుపునకు పాటుపడ్డారు.జానారెడ్డి వయోభారంతో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఏడు సార్లు వరుసగా గెలిచిన జానారెడ్డి తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో 2014లో గెలిచారు. ఆ తర్వాత 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల నరసింహయ్య, 2020లో జరిగిన ఉప ఎన్నికలో నర్సింహయ్య తనయుడు నోముల భగత్ చేతిలో జానారెడ్డి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండాలని జానా నిర్ణయించారు.అయితే దీపం ఉండగానే ఇంటిని చక్క బెట్టుకోవాలనే నానుడిని జానారెడ్డి పాటించారు. క్రియాశీలక రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని భావించిన జానారెడ్డి తన రాజకీయ వారసత్వాన్ని తనయులు కొనసాగించేలా ప్లాన్ చేశారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తనయులను రాజకీయ అరంగ్రేటం చేయించాలని జానారెడ్డి భావించారు. తనకు కంచుకోటగా ఉన్న నాగార్జున సాగర్ నుంచి చిన్న కొడుకు జైవీర్ రెడ్డి, తనకు పట్టున్న మిర్యాలగూడ నియోజక వర్గం నుంచి పెద్ద కొడుకు రఘువీర్ రెడ్డిలు కాంగ్రెస్ టికెట్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నుంచి చిన్న కొడుకు జైవీర్ రెడ్డికి టికెట్ వచ్చింది. తన రాజకీయ చతురతతో జైవీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాడుతాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద కొడుకు రఘువీర్ రెడ్డిని కూడా రాజకీయం చేయించాలని భావించారు. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడుగా పేరున రఘువీర్ రెడ్డికి నల్గొండ పార్లమెంట్ టికెట్ లభించింది. కాంగ్రెస్ పార్టీనే గాక, కమ్యూనిస్టులను ఏకం చేయడంలో, పార్టీ రహితంగా ఉన్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించి కొడుకును గెలిపించుకోగలిగారు. అది కూడా రాష్ట్రంలోనే అత్యంత భారీ మెజార్టీ రావడంలో జానారెడ్డి తనదైన కృషి చేశారు.



## 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

టీ మీడియా, జూన్ 6, న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జూన్ 8న ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11:30 గంటలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత సీడబ్ల్యూసీ తొలిసారి సమావేశం కానుండటంతో ఆసక్తి నెలకొంది. ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలపై ఆత్మపరిశీలన, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. మరికొన్ని రోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరబోతోంది. ఈనెల 8 లేదా 9వ తేదీన మూడో సారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో మోదీఈ సారి ఇతరులపై ఆధారపడాల్సి పరిస్థితి నెలకొంది. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. కూటమి నేతల మద్దతుతోనే ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయేకి ఇండియా కూటమి గట్టి పోటీ ఇచ్చింది. ఎవరూ ఊహించని విధంగా 234 సీట్లను కైవసం చేసుకుంది. గత ఎన్నికల్లో సొంతంగా 52 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో 99 స్థానాలను దక్కించుకుంది. గతంతో పోలిస్తే 47 సీట్లు ఎక్కువ సాధించింది.

## రోజా ఓటమిపై ఆనందంలో... అసమ్మతి వర్గం

**-సొంత పార్టీ వర్గమే వీడియో రిలీజ్**



**టీ మీడియా, జూన్ 6, నగరి :** ఎక్కడైనా ప్రత్యర్థులు ఓడిపోతే సంబరాలు చేసుకుంటారు. నగరిలో మాత్రం సీన్ రివర్స్ అయింది. రోజా ఓడిపోవడంతో వైసీపీలోనే ఓ వర్గం సంబరం చేసుకుంటోంది. రోజా ఓడిపోవడం చాలా సంతోషంగా ఉందంటూ సొంత పార్టీలోని వర్గమే వీడియో రిలీజ్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. నగరిలో రోజా ఓటమితో ఆమెపై అసమ్మతితో ఉన్న వర్గం ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది. సెల్ఫీ వీడియోతో తన ఆనందాన్ని పంచుకున్నారు మున్సిపల్ మాజీ చైర్మన్ కేజే శాంతి. పదేళ్లుగా 'నగరికి పట్టిన శని విరగడైందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా నగరిలో కుటుంబ పాలనతో రోజా అక్రమాలకు పాల్పడ్డారని కీలక ఆరోపణలు చేశారు. అందుకే నగరి ప్రజలు రోజాను భూస్థాపితం చేశారన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల ఫలితాల తర్వాత రోజా మౌనంగా ఉన్నారు. నగరిలోని ఇంటికే పరిమితం అయ్యారు. పోలింగ్ రోజే రోజా తన వ్యతిరేక వర్గంపై విమర్శలు చేశారు. సొంత పార్టీ నేతలే తనకు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితం ఎలా ఉండబోతోందో ముందే ఊహించినట్టుగా రోజా మాట్లాడారు. అసమ్మతివర్గం తన ఓటమితో సంబరాలు చేసుకుంటున్నా మాజీ మంత్రి రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మౌనం వెనుక ఏమైనా బలమైన చర్యలు ఉన్నాయా.. ఈ పంచాయతీ అధినేత జగన్ దగ్గరకు తీసుకువెళ్తారా.. ఏం చేస్తారు అనేది వేచి చూడాలి.నగరిలో మొదటి నుంచీ రోజా వర్సెస్ కేజే శాంతి అన్నట్టుగా రాజకీయం నడిచింది. స్వపక్షంలోనే విపక్షంలాగా వీరిద్దరి వర్గాల మధ్య పాలిటిక్స్ కొనసాగాయి. బహిరంగంగానే ఈ రెండు వర్గాలు గొడవ పడిన సందర్భాలు చాలానే ఉన్నాయి. చివరకు పార్టీ అధినేత జగన్ సైతం వీరిద్దరి మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేసినా ఫలించలేదు. గతంలో విద్యాదీవెన నిధుల విడుదల సందర్భంగా నగరిలో ఓ సభ ఏర్పాటు చేశారు. ఆ వేదికపైనే ఇద్దరి చేతులు కలిపేందుకు జగన్ ప్రయత్నించారు. అయితే.. రెడ్డిశాంతి రోజాకి షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు ఇష్టపడలేదు. మొహమాటంగా చెయ్యి కలిపినా.. ఆ చిరునవ్వు స్టేజ్ దిగకముందే చెరిగిపోయింది. రోజాను ఏమాత్రం అంగీకరించని శాంతి వర్గం అసెంబ్లీ ఎన్నికల్లో సహకరించలేదనే ప్రచారం కూడా ఉంది. దీంతో ఏకంగా 45 వేల ఓట్ల తేడాతో రోజా ఓడిపోయారు. రోజా ఓడిపోవడం చాలా ఆనందంగా ఉంది, ఆమె చేసిన అరాచకాలు భరించలేకే నగరి ప్రజలు తరిమికొట్టారంటూ కేజే శాంతి వీడియో రిలీజ్ చేశారు.

# రామగుండంలో బిజెపికి పెరిగిన ఓటు శాతం.



**టీ మీడియా, జూన్ 6 గోదావరిఖని ప్రతినిధి:.** నరేంద్ర మోడీ చరిష్మాతో రామగుండం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ప్రచారం కలిసి రావడంతో కేవలం 6 నెలల్లోనే కాంగ్రెస్ మెజార్టీని పదివేలకు తగ్గించడంలో కందుల సంధ్యారాగం తీవ్రంగా కృషి చేశారు. ఆరు నెలల క్రితం రామగుండం అసెంబ్లీ పరిధిలో వచ్చిన ఓట్లకు నాలుగు వంతులు ఈ ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం వరించకపోయిన వెనుకడుగు వేయని కందుల సంధ్యారాణి లోక్ సభ ఎన్నికలకు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ టిఆర్ఎస్ ను నిలదీస్తూ బిజెపి శ్రేణులను అప్రమత్తం చేస్తూ బిజెపి గెలుపు కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. అయోధ్య అక్షాంశాలు, అయోధ్య యాత్ర రెండో కలిసి రావడం ఇక్కడ ఓట్ల శాతం పెరగడానికి మోడీ కా పరివార్ కార్యక్రమాలు ఉపాధి హామీ కూలీలతో, మమేకమవడం ప్రతీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మీడియా, సోషల్ మీడియా ద్వారా యాక్టివ్గా ఉంటూ బిజెపి పార్టీ బలోపేతమై ఓటు శాతం పెంచేందుకు స్థానిక నాయకత్వంతో కలిసి ముందుకు సాగారు. గోదావరిఖని చౌరస్తాలో బాణాసంచ కాల్చి బిజెపి నాయకులు కార్యకర్తలతో స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ శ్రీరాముడిలా మోడీ మా వెన్నంటి ఉండగా రాముని బంటు లాగా ప్రతి గడపగడపకి కార్యకర్తలు కాషాయ సైన్యం వలె ఉధృతం ప్రచారంలో పాల్గొన్నారని అన్నారు. దాని ఫలితమే ఈ ఓట్లు 6 నెలల్లో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు భరోసా ఇచ్చే ఏ పథకం అమలు చేయకపోవడం మాకు పెద్ద లాభాన్ని చేకూర్చుందన్నారు అది కాంగ్రెస్ మీద వ్యతిరేకతను పెంచి తెరాస వైపు మరలకుండా బిజెపి వైపు ప్రజలు చూసేలా చేయడంలో ఎంతటి విజయ సాధించడానికి కృషి చేసిన సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు మండల ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు బూతుకు ఆర్డినేటర్ బూత్ ఏజెంట్లు, ముఖ్యంగా కార్యకర్తల కు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు గౌడ్, ధర్మపురి, లక్ష్మీనరసయ్య, మహేష్, కుమారస్వామి, సుమంత్, సంజీవ్, రమేష్, గుండబోయిన భూమయ్య, గట్టయ్య, స్వామి, నవీన్ గౌడ్, మిట్టపల్లి శ్రీనివాస్, అజయ్, దాసరి, ఉషాలు, వీరేశం, అపర్ణ, రాజకుమార్, సంపూర్ణ ,పవన్, మహేందర్, శ్రీనివాస్ యాదవ్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా విజయానందం

**టీ మీడియా, జూన్ 06, మహానంది:** మహానంది మండలం నందిపల్లె గ్రామంలో గురువారం స్థానిక హజరత్ మదార్ వలి స్వామి దర్గా, వీరభద్ర స్వామి దేవాలయంలో తెదేపా అఖండ విజయాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకులు పూజలు చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విజయం కోసం పాటుపడినందుకు కేక్ కట్ చేసి మహేశ్వర్ రెడ్డి, లతోపాటు మరికొందరికి తినిపించి, సత్కరించారు. అలాగే మసీదుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ జయ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వీధుల్లో తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అద్భుతమైన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నదని పేర్కొన్నారు. నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలుగా ఎన్ ఎం డి ఫరూక్, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎంపీగా డాక్టర్ బైరెడ్డి శబరి విజయాలకై పాటుపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త పెనుబడి వీరభద్రుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి,ఒంటెద్దు ప్రతాప రెడ్డి, దీనేష్ కూమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## తక్కువ మెజారిటీతో ఓడిన

# నైతిక విజయం మాదే

### ౨ వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాము



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో తక్కువ మెజారిటీతో ఓడిన బిజెపి పార్టీ నైతిక విజయం సాధించిందని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషుల కు, ఓటు వేసి ఆదరించిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోనే వనపర్తి పట్టణ అధ్యక్షుడిగా ప్రాతినిథ్యం వహిస్తున్న వనపర్తి పట్టణంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు పోలైన ఓట్ల కన్నా బిజెపి పార్టీకి దాదాపు 2000 వరకుఓట్లు ఎక్కువగా పోలయ్యాయని తనమీద, బిజెపి పార్టీ పైన నమ్మకం ఉంచి మెజారిటీ ఇచ్చిన వనపర్తి పట్టణ ప్రజలకు బచ్చు రాము కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేస్తానని పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన తనను సంప్రదించాలని ఎల్లప్పుడూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటానని వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము హామీ ఇచ్చారు.

## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** ఇటీవల నిర్వహించిన నీట్, పాలిసెట్ పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సన్మానించారు.విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థి దశలోనే భవిష్యత్తు కోసం సన్మార్గాలను పెంచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బుద్ధారం సోషల్ వెల్ఫేర్ స్కూల్లో విద్య నభ్యసిస్తున్న పెబ్బేరు మండలం అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష ను, పాలీసెట్ లో ర్యాంకులు సాధించిన మణిచరణ్, శ్రీరామ్య, వర్షిణి లను గురువారం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెబ్బేరు మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. స్వచ్ఛంద రక్తదానం

### ౨ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నయని నేస్తం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వడంతో స్పందించిన పెద్దకొత్తపల్లి మం/ మారేడు దీన్నే గ్రామానికి చెందిన నాలుగురు యువకులు బాలారాజు, శివ, నాగేంద్రం, తిరుపతయ్య వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఆపద సమయంలో గర్భిణీ స్త్రీలకు, ప్రమాదంలో గాయపడిన వారికి ప్రతిరోజు రక్తం అత్యవసరంగా మారింది.ఈ యువకులను స్ఫూర్తిగా తీసుకుని 18సం/ నిండి ఆరోగ్య వంతులైనా యువకులు రక్తదానం చేయలని నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు పవన్, భవ్య, ల్యాబ్ భాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, మహిముద్ద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రినీ విమర్శిస్తే అభివృద్ధిని కించపరిచినట్టే

## ౨ వాత పెడతా, బొంద పెడతా వ్యాఖ్యలు మానుకోవాలి

### ౨బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** బిజెపి విజయానికి కాంగ్రెస్ వైఫల్యమే కారణం. లక్షలాది ఓట్లు సాధించిన బిఆర్ఎస్ పార్టీ బిజెపితో కుమ్మక్కు అనడం ఎమ్మెల్యే అవివేకం.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నీ విమర్శిస్తే అభివృద్ధిని కించపరిచినట్టే అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు. 8నెలల కాలంలో నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి లేక మైకు పట్టుకుంటే కర్ర కాల్చి వాత పెడతా, బొండపెడతా, పాతిపెడతా అంటూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతున్న ఊతపదాలు మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మండి పడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.బిజెపి విజయానికి కాంగ్రెస్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి రాజకీయాలలో హుందాతనాన్ని కాపాడాలని తమ అంతర్గతపోరును అందరిపై రుద్దడం తగదని హితవు పలికారు. పూటకో పార్టీ మార్చే మీరు బిఆర్ఎస్ వెంట్రుక కూడా కదలించలేరని, రాజకీయాలు పార్టీల మూల సిద్ధంతాలపై ఉంటాయి ఏపార్టీ సిద్ధాంతం తెలియని మీరు సొంత పార్టీ వారిని ద్రోహులుగా చిత్రీకరించడం, నమ్మక ద్రోహులను అందలం ఎక్కించడం నీకు తెలిసిన విద్య అన్నారు.
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లక్ష 25వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి సాధించిన మా నిరంజన్ రెడ్డిని విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మివేసినట్టే అవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలకు మించిన అభివృద్ధి చేసి మాజీ మంత్రి నిరంజనుడు చరిత్ర సృష్టించి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని చేతనైతే ఇంకా అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసురుతున్నామన్నారు. ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్, తిరుమల్, ప్యాట తిరుపతయ్య పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ దగ్గర సమస్యలు పరిష్కరించాలి

### ౨ మాజీ మంత్రి కి వినతి



**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాపై శ్రద్ధ చూపి మాకు డబల్ బెడ్ రూమ్స్ ఇప్పించి ఆ ద ్ ౨ క ్ ౨ న్నా ౦ ్ ని అన్నారు.ప్రస్తుతం అక్కడ కనీస సౌకర్యాలు లేక బాధపడుతూ డబల్ బెడ్ రూమ్స్ వాసులు వాటిని తీర్చమని మాజీమంత్రి నీ వేడుకున్నారు.కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు,రోడ్ ఇరువైపులా లైట్లు వేయాలి.మంచినీటి సౌకర్యం,మధ్యలో ఆగిపోయిన సి.సి.రోడ్,పారిశుధ్యం లోపించడం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్పందించిన నిరంజన్ రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్థామని అన్నారు.స్వయంగా ఒకసారి వచ్చి పరిశీలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగమ్మ, సుజాత, అరుణ,శేహానాజ్, వజ్రాల.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోచింగ్ సెంటర్ నిర్వాహకులను అభినందించిన - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా,జూన్ 6, వనపర్తి బ్యూరో :** పాలిసేట్ ఫలితాలతో అగ్రార్యాంకులు సాధించిన విద్యార్థులు కె. మనిచందు 72 జిల్లా ఫస్ట్ ర్యాంక్, శ్రీరమ్య 261, బి.వర్షిణి 304ర్యాంక్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు డైరెక్టర్ ఎం.నాగేశ్వర్ రెడ్డి,సంతోస్,శివప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించిన - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** గురువారం అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు.పెద్దగూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి,సునీత గార్ల కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తిరుమలయ్య గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం, భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతూ ఉంటాయని భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామస్తులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ వద్దు



**టి మీడియా, జూన్ 6,అనంతపురం :** శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని జిల్లా ఎస్పీ గౌతమిసాలి సూచించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలలో ఎస్పీ పర్యటించారు. లక్ష్మీబజార్, కనేకల్లు రోడ్డు, ఓబుళాచారిరోడ్డు, నేసేపేట, శాంతినగర్, వినాయకనగర్, తేరుబజార్, మారెమ్మగుడి కాలనీ, పైతోట, తదితర ప్రాంతాలలో కలియతిరిగారు. ఆయా కాలనీలలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా ముఖ్యమైన కాలనీలలో మొబైల్బృందాలచే పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఉన్నారు.

# టీచర్ల బదిలీలకు బ్రేక్.. ఉత్తర్వులు నిలిపివేత



**టి మీడియా, జూన్ 6,అమరావతి :** టీచర్ల బదిలీలకు బ్రేక్ పడింది.. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఉపాధ్యాయుల బదిలీల కోసం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేశారు.. ఎటువంటి బదిలీలూ చేపట్టద్దని డీఈవోలకు ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ పాఠశాల విద్య కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఎన్నికలకు ముందు మొత్తంగా 1,800 మంది టీచర్ల బదిలీలు జరిగాయి.. అయితే, పైరవీలు, సిఫార్సులతో ఈ బదిలీలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయా.. మరీ ముఖ్యంగా గత ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ ఒత్తిడితో ఈ సిఫార్సులు జరిగాయనే అభియోగాలు కూడా వచ్చిన నేపథ్యంలో విద్యాశాఖ మొత్తంగా బదిలీలనే నిలిపివేయాలనే నిర్ణయానికి వచ్చింది.

కాగా, ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలకు గత ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది.. బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలతో జీవో నంబర్ 47 జారీ చేసింది ప్రభుత్వం.. 2023 ఏప్రిల్ నాటికి 5 ఏళ్లు పూర్తి చేసుకున్న వాళ్లందరూ బదిలీలకు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. మే 31, 2025 లేదా అంతకంటే ముందే ఉద్యోగ విరమణ చేసిన వారికి అభ్యర్ధన మేరకు బదిలీలు చేపట్టాలని.. 2022-23 విద్యా సంవత్సరం నాటికి ఒకే చోట అయిదేళ్ల సర్వీసు పూర్తి చేసిన గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు.. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఇతర ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు.. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఏ మేనేజ్ మెంట్ సర్వీసులో కొనసాగుతున్నారో ఆ విభాగంలోనే బదిలీ అయ్యేలా మార్గదర్శకాల్లో స్పష్టత ఇచ్చారు.. ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించి.. వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని కూడా నిర్ణయించారు.. కానీ, మొత్తంగా టీచర్ల బదిలీలకు బ్రేక్ పడింది.

## వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలి: డాక్టర్ రవికుమార్



**టి మీడియా, జూన్ 6, ఉప్పునుంతల:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సదగోడు, ఉప్పునుంతల ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వ్యాక్సిన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సబ్ సెంటర్లలో వ్యాక్సిన్ కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి బుధవారము, శనివారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని అదేవిధంగా ఆరోగ్య ఉపకేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని ,వ్యాక్సిన్ నిల్వ చేయు పద్ధతిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా జులై మొదటి వారంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ 18 సంవత్సరాలు పైబడిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీహెచ్వో కేశవులు, డిఐఓ డాక్టర్ రవికుమార్ ,ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ మధు నాయక్, పి హెచ్ ఎన్ జోన్స్, ఏఎన్ఎం లక్ష్మి, దేవి, వీణ పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



**టీ మీడియా, జూన్ 6,సిద్దిపేట :** ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.



## బడి బాట కార్యక్రమం విజయవంతము చేద్దాం

### - ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్ల నందు గురువారం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధిచిన బడి బాట కార్యక్రమంలో వేరుపటు చేసినా మీటింగ్ లో ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ బడిబాట కార్య క్రమంలో రాష్ట్ర విద్యా శాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేది నుండి 19 వ తేది వరకు ప్రతి రోజు గ్రామం నందు పాఠశాల ఉపాధ్యాయులు , అంగన్వాడి టీచర్స్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు కలిసి ప్రతి ఇంటి ని సందర్శించి బడి ఈడు ఉన్న పిల్లలను అందరిని బడిలో చేర్చే విధంగా తల్లితండ్రులకు వివరించి చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న అన్ని రకాల వసతులు అనగా ఉదయం పూట అల్పాహారం ,ఉచిత ఆరోగ్య పరీక్షలు , ఉన్నత తరగతుల విద్యార్థులకు డిజిటల్ తరగతి గదులు ,దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా భత్యం ,పుస్తకాలు, నోట్ బుక్స్ ,యూనిఫార్మ్ , మధ్యాహ్న భోజనం ,మొదలైన అంశాలపై అవగాహన కల్పించి అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు అధిక అర్హత కలిగి ఉన్నారు. కావున బడి బయట ఉనా పిల్లలు అందరూ కూడా స్కూల్ లో చెర్పిద్దాము. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వెంకటేష్, ఉపాధ్యాయులు వెంకటేష్ గౌడ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం.జ్యోతి, నాగేశ్వరమ్మ, శ్రీలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు అరుణ, రాధ, స్వయం గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.


## ట్రాక్టర్ కింద పడి ప్రమాదవశత్తు బాలుడు మృతి



**టీ మీడియా,జూన్ 6,ధర్మారం:** మండల దొంగతుర్తి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన మ్యాన ఓంకార్ కుమారుడు వేదన్ష్,వయసు 4సంవత్సరాలు తన తాత ట్రాక్టర్ తీస్తున్న సమయంలో బాలుడు అకస్మికంగా రావడం వల్ల ప్రమాద వశత్తు ట్రాక్టర్ తగిలి మృతి చెందాడు.బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.బాలుని మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయ్.

## ఫార్మసీలో పని చేస్తూనే గుండెపోటుతో వ్యక్తి మృతి

**టి మీడియా, జూన్ 6, హైదరాబాద్ :**



ఫార్మసీలో పని చేస్తున్న ఓ వ్యక్తి కస్టమర్లకు మెడిసిన్స్ ఇస్తూనే ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందిన దృశ్యాలు పలువురిని కంటతడి పెట్టించాయి. వివరాల్లోకి వెళ్తే..మేడ్చల్ జిల్లా కీసర గ్రామంలోని మెడ్స్ ఫార్మసీలో పని చేస్తున్న మురళి అనే వ్యక్తి షాపుకు వచ్చిన వారికి మందులు అందజేశాడు. అనంతరం బిల్లింగ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయి అక్కడికక్కడే మరణించాడు. గమనించిన తోటి సిబ్బంది సహాయక చర్యలు చేపట్టేలోపే మురళి మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన.

### - మరో 2 రోజులు భారీ వర్షాలు



**టీ మీడియా, జూన్ 6, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీశాయి. భారీ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, ఈఎస్ఐ, యూసఫ్‌గూడ, బోరబండ, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, కోఠి, అబిడ్స్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఫిలింనగర్, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో కుండపోత వాన కురిసింది. కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. వర్షం ధాటికి రాహదారులన్నీ నీటమునిగాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి వాహనదారుల, పాదచారులు ఇబ్బంది పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం, శనివారం నగరంలో ఇదే మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం సాయంత్రం కూడా ఇదే మాదిరి వాన విరుచుకు పడింది. వర్షం నీరు రోడ్డపైకి చేరడంతో పలు చోట్ల తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో గంటల తరబడి వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో బుధవారం రాత్రంతా వాన పడింది. ఈ జిల్లాల్లో 170 నుంచి 180 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది.

## అగ్నిపథ్ స్కీంపై జెడియు అభ్యంతరం : కె.సి త్యాగి



**టీ మీడియా, జూన్ 6, న్యూఢిల్లీ :** ఎన్‌డిఎ కూటమికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పార్టీ జెడియు పూర్తి మద్దతిస్తోంది. త్వరలో ఏర్పడబోయే ఎన్‌డిఎ ప్రభుత్వ ఏర్పాటుకు జెడియు కీలకంగా మారింది. అయితే మోడీ మరోసారి ప్రమాణస్వీకారం చేయకముందే.. జెడియు నేతలు ఎన్‌డిఎ హయాంలోని కొన్ని కీలక పథకాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వస్తే కచ్చితంగా యుసిసి (ఉమ్మడి పౌరస్మృతి), అగ్నివీర్ స్కీంలను అమలు చేస్తామని బిజెపి నేతలు ఎన్నికల ప్రచారంలో గట్టిగా చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం జెడియు నేత కె సి త్యాగి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్‌డిఎ అమలు చేయాలనుకుంటున్న అగ్నివీర్ పథకంపై ఓ వర్గం ఓటర్లు అసంతృప్తిగా ఉన్నారు. ఈ పథకంపై ప్రజలు లేవనెత్తిన ప్రశ్నలను వివరంగా చర్చించి, వాటిని సరిదిద్దాలని మా పార్టీ కోరుతోంది. అలాగే ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి)కి కూడా మేము వ్యతిరేకం కాదు. దీనిపై కూడా రాష్ట్ర ముఖ్యమంత్రులతోనూ, రాజకీయ పార్టీలతోనూ చర్చించాలని మేము భావిస్తున్నాము.' అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కులగణనకు ప్రధాని మోడీ కూడా వ్యతిరేకం కాదు. బీహార్ ప్రజలు కూడా కులగణనను కోరుతున్నారు. అందుకే దాన్ని తాము కొనసాగిస్తామని త్యాగి తెలిపారు.

## ఏపీని కాపాడండి..

### -ఓటమి తర్వాత జగన్ ట్వీట్




**టి మీడియా, జూన్ 6, అమరావతి :** శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి.. ఏపీని కాపాడండి అంటూ ఓటమి తర్వాత జగన్ మొదటి ట్వీట్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పారు. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహించారు. వైయస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామని పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో దారుణం..

### -ఇద్దరు యువకులు హత్య



**టి మీడియా, జూన్ 6, ఆమనగల్ :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రము సమీపంలోని బటర్ ఫ్లై సిటీలో ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురైన ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెల్పిన వివరాల ప్రకారం హైదరాబాద్ లో ఉంటున్న కడ్తాల్ మండలంలోని గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన గుండమోని శివ(24), శేషగారి శివ (29) అను ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. బుధవారం రాత్రి ఘటన చోటు చేసుకున్నట్టు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గుండమోని శివ హైదరాబాద్ హైటెక్ సిటీలో చికన్ షాప్ లో పనిచేస్తుండగా, శేషగారి వీరేష్ హైదరాబాద్ లో డ్రైవర్ గా పనిచేస్తున్నట్టు సమాచారం. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు హత్యకు గురికావడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలతో ఆప్రాంతమంతా మిన్నంటింది.

## టీడీపీ కార్యకర్త తల్లి మృతికి సంతాపం



**టీ మీడియా జూన్ 06, మహానంది:** మహానంది మండలం మసీదుపురం గ్రామంలో టీడీపి కార్యకర్త ఏర్వ బాలిరెడ్డి తల్లి బస్వమ్మ (98) అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ జయ చంద్ర రెడ్డి,ఒంటెద్దు ప్రతాప రెడ్డి, దీనేష్ కూమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి వారి స్వగృహంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఇకపై పాలన పరుగులు పెట్టాలి

## -సీఎండీ బలరాం ఆదేశాలు



**టీ మీడియా, జూన్ 6, హైదరాబాద్:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై సింగరేణిలో పాలన పరుగులు పెట్టాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం సూచించారు. కోడ్ నేపథ్యంలో నిలిచిన సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగులకు అందించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. సంస్థ చేపట్టిన ప్రాజెక్టులు, కొత్త కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి 25కు పైగా శాఖల అధిపతులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారుఇప్పటి వరకు ఉత్పత్తి, రవాణాలపైనే నెలవారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందని.. ఇకపై ఇతర విభాగాల పనితీరుపైనా నెలవారీగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని సీఎండీ బలరాం తెలిపారు. ఆయా విభాగాలకు అప్పగించిన పనుల పురోగతిని నెలవారీగా తెలుసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు రంగంతో పోటీ పడేలా మన సామర్థ్యాలను, ఆలోచనా విధానాలను మార్చుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి వ్యాపార విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని.. అందరు అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగాసకాలంలో నిర్వహించగలిగితే సంస్థను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెట్టవచ్చని సీఎండీ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా పని గంటల వినియోగంతోపాటు మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, లక్ష్య సాధన పట్ల నిర్లక్ష్యం చూపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఆయా విభాగాల పనితీరులో మెరుగుదల కనిపించకపోయినా.. అప్పగించిన పనులను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అదే సమయంలో సంస్థ ఉన్నతికి అంకిత భావంతో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఉత్పత్తితోపాటు సంక్షేమం, రక్షణకు యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రక్షణ విషయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగానికి ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎండీ గుర్తు చేశారు. కంపెనీ అభివృద్ధికి ఇచ్చే మంచి సూచనలను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

## తెలంగాణ దోస్త్ తొలివిడత సీట్ల కేటాయింపు పూర్తి

### -రెండో విడత రిజిస్ట్రేషన్లు




**టీ మీడియా, జూన్ 6,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గానూ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కేటాయించారు. దోస్ట్ ఫేజ్-1లో మొత్తం 76,290 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఆర్ట్స్ గ్రూపుల్లో 7,766 మందికి, కామర్స్ గ్రూపుల్లో 28,655 మందికి, లైఫ్ సైన్సెస్ గ్రూపుల్లో 15,301 మందికి, ఫిజికల్ సైన్సెస్ గ్రూపుల్లో 14,964 మందికి, డేటా సైన్స్ గ్రూపుల్లో 2502 మందికి, డీ ఫార్మసీ గ్రూపులో 90, ఇతర గ్రూపుల్లో 7012 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. కాగా ఫేజ్-1లో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించి మొత్తం 1,04,784 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఇక రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జూన్ 6 నుంచి 13 మధ్య జరుగుతుంది. జూన్ 6 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవల్సి ఉంటుంది. జూన్ 18న దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడో విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జూన్ 19 నుంచి 25 వరకు కొనసాగుతాయి. జూన్ 19 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. జులై 2న దోస్ట్ మూడో విడత సీట్లు కేటాయిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1066 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వీటిలో 135 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా, 86 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలున్నాయి. వీటిల్లో వివిధ కోర్సులకు సంబంధించి 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గతేడాది 3,89,049 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిల్లో 2.05లక్షల సీట్లలో విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఇక జూలై 8వ తేదీ నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులు ప్రారంభమవుతాయి.

## మేడిగడ్డలో కొనసాగుతున్న గ్రౌటింగ్ పనులు



**టీ మీడియా, జూన్ 6,మహదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ (లక్ష్మి )బరాజ్‌లోనిఏడో బ్లాక్‌లో 18, 19 పియర్ల వద్ద ఇటీవల చేపట్టిన గ్రౌటింగ్ పనులు కొనసాగుతున్నాయి. గ్రౌటింగ్ యంత్రాల సాయంతో బరాజ్‌లో మొత్తం 85 గేట్లకు గాను గతంలో 78 గేట్లు ఎత్తివేయగా, దెబ్బతిన్న పియర్ల వద్ద ఉన్న 20, 21 గేట్లు ఎత్తేందుకు వీలుకాకపోవడంతో ఆర్క్ గ్రౌగింగ్ పరికరంతో కట్ చేసే పనులు జరుగుతున్నాయి. ఏడో బ్లాక్‌లో 16వ గేట్ ఎత్తగా, 17 గేటు ఎత్తేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్‌డీఎస్ఏ సూచన మేరకు మరమ్మతు పనులు చేపడుతున్నారు. బరాజ్‌లో లోపాలపై అధ్యయనం చేయడానికి బుధవారం వచ్చిన సీఎస్ఎంఆర్ఎస్ బృందం సభ్యుల పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ బృందం మరోవారం రోజులపాటు బరాజ్‌లో లోపాలపై పలు రకాల శాంపిల్స్‌ను సేకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలన, పరీక్షలు చేయనున్నట్లు తెలిసింది. బరాజ్ దిగువన నీటి ప్రవాహానికి పియర్ల చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోకుండా యంత్రాల సాయంతో షీట్‌ఫైల్స్ అమర్చుతున్నారు. డౌన్, అప్ స్ట్రీమ్‌లో సీసీ బ్లాక్‌లను తీసి అమర్చుతున్నారు.

## చంద్రబాబుతో సీఎం స్టాలిన్ భేటీ



**టి మీడియా, జూన్ 6,ఢిల్లీ :** చంద్రబాబుతో తమిళనాడు సీఎం స్టాలిన్ భేటీ అయ్యారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో బాబును కలిశారు. ఇద్దరి మధ్య కీలక సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 175 స్థానాలకుగాను 165 స్థానాల్లో ఘనవిజయం సాధించడంపై చంద్రబాబుకు ఆయన కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణాది అభివృద్ధిలో బాబు ముఖ్యపాత్ర పోషించాలని చంద్రబాబును కోరారు సీఎం స్టాలిన్. కేంద్రంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తారంటూ ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల పురోగతికి కృషిచేస్తారని నమ్మకం ఉందన్నారు. అయితే జూన్ 5న ఎన్డీయే ముఖ్యనేతల సమావేశంలో పాల్గొనేందుకు చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లారు. ఈక్రమంలోనే చెన్నై విమానాశ్రయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు తమిళనాడు సీఎం స్టాలిన్.

## బి ఆర్ ఎస్ చరిత్రలో తోలిసారి లోక్ సభలో దక్కని ప్రాతినిధ్యం

### -ఎనిమిది స్థానాల్లో డిపాజిట్ కూడా దక్కని పరిస్థితి



**టి మీడియా, జూన్ 6, హైదరాబాద్:** బి ఆర్ ఎస్ చరిత్రలో మొదటిసారిగా పార్లమెంట్లో స్థానం కోల్పోయింది. పార్టీ మొదలు పెట్టినప్పటి నుంచి పార్లమెంట్లో ఒక్క స్థానంతో అయినా ప్రభావాన్ని చాటుతూ వచ్చింది. స్వయంగా కేసీఆర్ కూడా బీఆర్ఎస్ నుంచి ఎంపీగానే 2014 వరకు గెలుపొందారు ఇప్పుడు ఈ పరిస్థితి కారణమేంటి? రాజకీయ సమీకరణాలతోనే తెలంగాణ సాధ్యమని నమ్మిన కేసీఆర్.. ఉద్యమంతో పాటు ఎన్నికలతో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేశారు. 2001లో పార్టీ ప్రారంభించిన సమయంలో కేసీఆర్ సిద్దిపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేసి మళ్లీ అక్కడి నుంచే గెలుపొందారు. 2004లో కాంగ్రెస్?తో కలిసి పోటీ చేసిన టీఆర్ఎస్ ఐదు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. 2009లో టిడిపితో కలిసి మహాకూటమిలో భాగస్వామిగా బరిలో ఉండి రెండు స్థానాలు గెలుచుకుంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సింగిల్?గా పోటీ చేసిన కారు పార్టీ 11 స్థానాల్లో విజయం సాధించింది. 2019లో రెండు స్థానాలను కోల్పోయి తొమ్మిది ఎంపీ సీట్లను గెలిచింది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీఆర్ఎస్?కు ఒక సీటు కూడా దక్కలేదు. రాష్ట్రంలో అధికారం కోల్పోయినదానికంటే ఘోర ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించింది. కేవలం సీట్లు కోల్పోవడం మాత్రమే కాదు ఎనిమిది స్థానాల్లో డిపాజిట్ కూడా దక్కని పరిస్థితి.అందులో మహబూబ్?నగర్, చేవెళ్ల, జహీరాబాద్ పార్లమెంటు సీట్లు బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలు. ఇక మల్కాజ్గిరిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఏడుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నా అక్కడ మూడో స్థానానికి పార్టీ పరిమితం అవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేవలం సీట్ల పరంగానే కాదు ఓట్ల పర్సంటేజ్ చూసిన అలాగే ఉంది. 2019 పార్లమెంట్ ఎలక్షన్?లో 41.29 శాతం ఓట్లు వస్తే.. తాజాగా 16.68 శాతానికి గులాబీ పార్టీ ఓట్లు పడిపోయాయి. ఇంత దారుణ పరాభవానికి కారణాలను అన్వేషిస్తుంది బీఆర్ఎస్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేడర్ అంతా నిరుత్సాహంలో ఉండడం.. ఎంతో కొంత కేసిఆర్ బస్సు యాత్ర ప్రభావాన్ని చూపినా.. అది ఓట్ల రూపంలో మారకపోవడం కొంత నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్?కు ఎందుకు ఓటు వేయాలి అనే విషయంలో ఓటర్లు కన్విన్స్ కాకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతోంది. మరోవైపు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 80 సీట్లకుపైగా గెలుపొందిన బీఆర్ఎస్ వెంటనే వచ్చిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 9 సీట్లకే పరిమితమైంది. అంటే జాతీయ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీగా ఉన్న బీఆర్ఎస్?కు ప్రజలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టం అవుతుంది. అందుకోసమే టీఆర్ఎస్?ను బీఆర్ఎస్?గా పేరు మార్చి జాతీయస్థాయిలో రాజకీయాలు చేద్దామన్నా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలు కావడంతో కేసీఆర్ అన్నీ విరమించుకున్నట్లు తెలుస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్..?



**టి మీడియా, జూన్ 6, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్‌ను నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ గత ప్రభుత్వంలో కొన్ని రోజులు అదనపు సీఎస్‌గా వ్యవహరించారు. బీసీ (యాదవ) సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటీ మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రెటరీ)గా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.



## చిరంజీవి ఇంటికి 'పవన్ కల్యాణ్

**టీ మీడియా, జూన్ 6, హైదరాబాద్ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన సోదరుడు చిరంజీవిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశానికి హాజరయ్యారు. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చిన జనసేనాని గురువారం మధ్యాహ్నం అన్నయ్య చిరంజీవి ఇంటికి వెళ్లారు. ఈ విజయోత్సవంలో పాల్గొనేందుకు చిరంజీవి కుటుంబ సభ్యులు అందరూ ఆయన నివాసానికి చేరుకున్నారు. పవన్ కల్యాణ్ పుష్పవర్షంతో కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. రామ్ చరణ్, వరుణ్ తేజ్, వదిన సురేఖ తదితరులు ఆలింగనం చేసుకున్నారు. పవన్ కల్యాణ్ దంపతులకు తల్లి, వదిన హారతితో ఆయనకు స్వాగతం పలికారు. జనసేనాని ఇంట్లోకి వెళ్లి వెళ్లగానే తన అన్నయ్య చిరంజీవి కాళ్ళను మొక్కారు. తమ్ముడిని అప్యాయంగా పైకి లేపిన చిరంజీవి ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో నాగబాబు భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో ఆ ఇళ్లంతా ఒకింత భావోద్వేగంతో కూడిన ఆనందంతో నిండిపోయింది. 'డియర్ కల్యాణ్ బాబు' అంటూ కేక్‌ను కట్ చేశారు. పవన్ కల్యాణ్ ఆ తర్వాత తన తల్లి, వదిన కాళ్లకు కూడా నమస్కరించారు.

## మహానందిలో ఉమ్మడి జిల్లాల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పూజలు




**టీ మీడియా, జూన్ 06, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో ఉమ్మడి జిల్లాల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు గురువారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవాళ్ళను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ ఏఈవో మధు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## వివాహ వేడుక సందర్బంగానగదు, సరుకులు పంపిణి



**టీ మీడియా,జూన్ 6,వెల్గటూర్ :** మండలం శాఖాపూర్ గ్రామంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ సరోజ పెళ్ళి రోజు వేడుకల సందర్భంగా,తెలంగాణ ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాపూర్ గ్రామంలోని నిరుపేద మహిళ అయిన ఈగం కళావతి కుటుంబానికి 25,కిలోల బియ్యం 2500,రూపాయలు నగదు,3000, రూపాయల నిత్యవసర వస్తువులు ఆకుటుంబానికి అందజేశారు.తదానంతరం కళావతి కుటుంబ సభ్యులు రమేష్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల రమేష్ గౌడ్ మోత్కూరి రవి గౌడ్ మంచాల గోపాల్ ఎండి రఫీ నేరెళ్ల రాజు యంసాని నాగలక్ష్మి ఈగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో సమావేశమైన టిడిపి ఎంపీలు




**టి మీడియా, జూన్ 6,మంగళగిరి :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయడుతో పార్టీ ఎంపీలు సమావేశమయ్యారు. అందుబాటులో ఉన్న పలువురు ఎంపీలు ఉండవల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఇతర ఎంపీలు జూమ్ కాల్ ద్వారా టీడీపీపీలో పాల్గొన్నారు. ఎంపీలు అందరికీ చంద్రబాబు నాయుడు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. రేపటి ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి కూటమిలో భాగమైన టీడీపీ ఎంపీలు అంతా హాజరవ్వనున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న ఎంపీలు నేటి రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు.

## సెలవులపై వెళ్లిన ఏపీ సిఎస్



**టి మీడియా, జూన్ 6,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి (సిఎస్) జవహర్ రెడ్డి సెలవులపై వెళ్ళారు. పదవులకు రాజీనామా చేసినా, చేయకున్నా సలహాదారులను వెంటనే పదవుల నుంచి తప్పించాలని కొత్త ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉన్నట్లు మీడియాలో ప్రచారం సాగుతుంది. త్వరలో మరిన్ని కీలక నిర్ణయాలు కొత్త ప్రభుత్వం తీసుకోనుంది. ఇప్పటికే ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ రావత్ అనారోగ్య కారణాలతో సెలవులపై వెళ్లారు.



## లోకేష్ ని కలిసిన టిడిపి విజేతలు

**టి మీడియా, జూన్ 6, అమరావతి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఘన విజయం సాధించినందుకు ఇద్దరూ పరస్పరం అభినందించుకున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ముఖ్య నాయకులు లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీలతో చరిత్ర ను తిరగరాసినందుకు ఎమ్మెల్యేలను, ఎంపిలను, కష్టపడి పార్టీని గెలిపించిన నాయకులను, కార్యకర్తలను లోకేష్ అభినందించారు.